కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి
- గ్రామాల్లో జోరుగా ప్రచారం

బాన్సువాడ : కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం బీర్కూర్ మండలంలోని బైరాపూర్, సాంబాపూర్, మల్లాపూర్, బీర్కూర్ గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిని శంకర్, బస్వరాజ్, చందు, స్వరూప, ద్రోణవల్లి అశోక్ తదితరులున్నారు.స

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంతో పాటు ఎండ్రియాల్, కరడ్‌పల్లి, దేవాయిపల్లి తదితర గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేశ్ షెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఎంపీపీ కొడి రవి, నాయకులు మహేందర్‌రెడ్డి, అఖిల్‌రావు తదితరులున్నారు.

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని అంకోల్ క్యాంప్‌లో బుధవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నందు రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశా రు. మండల కార్యదర్శి శివప్రసాద్ తదితరులున్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి



గున్కుల్‌లో కాంగ్రెస్ నాయకుల ప్రచారం

నిజాంసాగర్‌లో..

నిజాంసాగర్(జుక్కల్) : నిజాంసాగర్, మహమ్మద్‌నగర్ మండలాల్లోని మాగి, ఒడ్డేపల్లి, మంగ్లూర్, గున్కుల్, బూర్గుల్, తుంకిపల్లి, సింగితం గ్రామాల్లో బుధవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేశ్‌షెట్కార్‌ను గెలిపించాలని కోరారు.

లింగంపేట(ఎల్లారెడ్డి) : కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మండల పార్టీ అధ్యక్షుడు నారాగౌడ్ అన్నారు. బుధవారం ఆయన లింగంపేట మండలం నల్లమడుగు, లింగంపేట మండల కేంద్రంలో ప్రచారం చేశారు. రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి రఫీక్, రాష్ట్ర నాయకుడు ఫతియొద్దీన్, జొన్నల రాజు, నహీం, గంగారాం, భాస్కర్‌గౌడ్ ఉన్నారు.

బాన్సువాడ రూరల్ : మండలంలోని దేశాయిపేట్ గ్రామంలో బాన్సువాడ మాజీ ఎంపీపీ భూనేకర్ ప్రకాశ్ కాంగ్రెస్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. హన్మాజీపేట్, బోర్లం, సోమేశ్వర్, కొల్లూర్ తదితర ప్రాంతాల్లో ప్రచారం చేశారు.

మాచారెడ్డి: మండలంలో బుధవారం ఆపార్టీ నేతలు గజ్యా నాయక్ తండా చౌరస్తాలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నాయకులు ఆలీఖాన్, నరేష్, బన్సి, భాస్కర్, ప్రకాష్ ఉన్నారు.

మళ్లొచ్చేదీ మోదీ సర్కారే..

మాచారెడ్డి : పాల్వంచ మండల కేంద్రంలో బీజేపీ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ సతీమణి అరుణ పాటిల్ బుధవారం పాల్వంచలో మహిళలకు బొట్టు పెడుతూ ప్రచారం నిర్వహించారు. ఓబీసీ జిల్లా అధ్యక్షుడు తోట బాల్ రాజు, మండల అధ్యక్షుడు పోసు అనిల్, జిల్లా ఉపాధ్యక్షుడు పొన్నాల వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నరసింహచారి తదితరులున్నారు.

రామారెడ్డి : జహీరాబాద్ పార్లమెంట్ స్థానంలో బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ నాయకులు మండల కేంద్రం రామారెడ్డిలో ఉపాధి హామీ కూలీల దగ్గర ప్రచారం బుధవారం నిర్వహించారు. బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు కమ్మరి ఈశ్వర్, మాజీ సర్పంచ్ సంజీవ్ తదితరులున్నారు.

బాన్సువాడ రూరల్ : మండలంలోని సంగోజీపేట్ గ్రామంలో బీజేపీ నియోజకవర్గ నాయకులు శ్రీనివాస్ గార్గే, పార్టీ మండల అధ్యక్షులు సాయిబాబా, డాకయ్యతో కలిసి పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్‌ను గెలిపించాలని కోరారు. లింగాల బాపురెడ్డి, పట్లోళ్ల ఇంద్రసేన్‌రెడ్డి, జంగం బసప్ప తదితరులున్నారు.

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : మండలంలోని గండిమాసానిపేట, రుద్రారం, మల్కాపూర్ గ్రామాలలో బీజేపీ నాయకులు ఇంటింటా తిరుగుతు బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్‌ను గెలిపించాలని కోరారు. బీజేపీ నాయకులు రాములు, బాలకిషన్ తదితరులున్నారు.



పాల్వంచ మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న బీబీ పాటిల్ సతీమణి అరుణ

పిట్లం(జుక్కల్) : మండల కేంద్రం అయిన పిట్లంలో, మండలంలోని పలు గ్రామాల్లో, తండాల్లో బీజేపీ నాయకులు ప్రచారం చేశారు. బీజేపీ పార్టీ నాయకులు జగదీశ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): నాగిరెడ్డిపేట మండలంలోని మెల్లకుంట తండా నాయకులు బుధవారం బీజేపీ పార్టీలో చేరారు. బీజేపీ నాయకులు పైడి ఎల్లారెడ్డి, ఎంపీ బీబీ పాటిల్ తనయుడు అభిషేక్ పాటిల్ సమక్షంలో వారు బీజేపీలో చేరారు.

బీబీపేట : బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్‌ను గెలిపించాలని బీజేపీ మండలాధ్యక్షుడు రంజిత్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు మల్కాపూర్ తదితర గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలిచ్చి మోసం చేసింది

రామారెడ్డి : రామారెడ్డి మండలంలోని అన్నారంలో ఉపాధి హామీ పనుల దగ్గర రామారెడ్డి ఎంపీపీ దశరథ్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 400 మంది కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సలావత్ బుచ్చిరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, గ్రామ సీనియర్ నాయకులు కూడలి బాలరాజ్, కుమ్మరి మురళి తదితరులున్నారు.

సరంపల్లిలో..

కామారెడ్డి రూరల్ : సరంపల్లిలో జహీరాబాద్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సింగిల్ విండో డైరెక్టర్ డైరెక్టర్ బక్కన్న గారి రాజు, మాజీ సర్పంచులు నాగయ్య, ముల్క రాజు బాల్‌రాజు, నాయకులు రాజశేఖర్ తదితరులున్నారు



ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ దశరథ్ రెడ్డి

బాన్సువాడ

బాన్సువాడ : పట్టణంలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని నాయకులు అన్నారు. ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, వైస్ చైర్మన్ జంగం గంగాధర్, నాయకులు అంజిరెడ్డి, కృష్ణరెడ్డి, మోహన్‌నాయక్, ఎజాస్, పిట్ల శ్రీధర్ తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



భిక్కనూరు : మండల బీఎస్పీ అధ్యక్షుడు ద్యాగల నవీన్, పట్టణాధ్యక్షుడు నర్సింగ్‌రావులతో పాటు మరో 39 మంది నేతలు బీఎస్పీకి రాజీనామా చేసి మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో బుధవారం చేశారు. వీరందరికి బీఆర్‌ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

బిచ్కుంద(జుక్కల్) : బిచ్కుంద మండల సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో గోపాల్ తెలిపారు. ఎంపీపీ అశోక్ పటేల్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామని, ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు హాజరవుతున్నారన్నారు. ఈ సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, ఆయా శాఖల అధికారులు తమ నివేదికలతో హాజరుకావాలని ఆయన కోరారు.

కేంద్రంలో బీజేపీదే అధికారం



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : తాడ్వాయి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో బుధవారం రాత్రి బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. తాడ్వాయి మండల కేంద్రంతోపాటు సంగోజివాడి, దేమికలాన్, కనకల్, చిట్యాల, కృష్ణాజీవాడి, ఎండ్రియాల్ తదితర గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ బీజేపీ పార్లమెంటు అభ్యర్థి బీబీపాటిల్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, నాయకులు హోటల్ శ్రీనివాస్, రాజిరెడ్డి తదితరులున్నారు.

తండ్రి కోసం కూతురు ప్రచారం

దోమకొండ/బీబీపేట : మండల కేంద్రంతో పాటు సీతారాంపల్లిలో, బీబీపేట మండలంలోని జనగామ గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేశ్‌షెట్కార్ కూతురు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు గిరిజాషెట్కార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఉపాధి పనుల వద్దకు వెళ్లి ఉపాధి కూలీలతో మాట్లాడారు. కూలీలకు ప్రస్తుతం రూ.150 ఇస్తున్నారని కాంగ్రెస్ గెలిస్తే రూ.400 ఇస్తారన్నారు. ఆమె వెంట జెడ్పీటీసీ సభ్యులు తీగల తిర్మల్‌గౌడ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి రామస్వామిగౌడ్, బీబీపేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుతారి రమేశ్, డీసీఎంఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, వైస్ ఎంపీపీ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పాత రాజు, సింగిల్ విండో చైర్మన్ నాగరాజ్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు శంకర్‌రెడ్డి, సలీం సాయి కుమార్, నరేందర్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సురేశ్ షెట్కార్ కూతురు గిరిజ

తడిపొడి చెత్త నిర్వహణపై అవగాహన



దోమకొండ : తడిపొడి చెత్తపై మండల కేంద్రంలోని గోసంగి కాలనీ మహిళలకు అవగాహన కల్పించేందుకు వారిని దోమకొండ గడికోట ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని గండిపేట వెల్ఫేర్ సొసైటీకి తీసుకెళ్లినట్లు గడికోట ట్రస్ట్ సీనియర్ మేనేజర్ బాబ్జి పేర్కొన్నారు. ఘన, ద్రవ వ్యర్థాలను తిరిగి వినియోగించి ఉపాధి ఎలా పొందుతున్నారో అక్కడ వారికి చూపించామన్నారు. దోమకొండలో కూడా ట్రస్ట్ ఆధ్వర్యంలో సదరు మహిళా గ్రూప్‌తో తడిపొడి చెత్తను సేకరించే ఏర్పాట్లను చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సిబ్బందితో పాటు గడికోట ట్రస్ట్ ప్రతినిధులు గణేశ్, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలి



రామారెడ్డి(ఎల్లారెడ్డి) : ఓటు హక్కు ఉన్న ప్రజలందరు ఓటు వేసి ప్రజాస్వామ్యం బలోపేతానికి కృషి చేయాలని స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి అమృత రాజేందర్ పిలుపునిచ్చారు. ఇన్‌స్పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ (ఐఎస్‌ఆర్‌డీ) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం రామారెడ్డి మండలం, పోసానిపేట్‌లోని ఉపాధిహామీ కూలీలలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. పోలింగ్ రోజు గ్రామంలో వంద శాతం ఓటు హక్కు వినియోగించుకునేల ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం అందరు ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎస్‌ఆర్‌డీ సిబ్బంది శివాజీ రావు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీ చేరికలు



షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న రామారెడ్డి బీఆర్‌ఎస్ నాయకుడు శ్రీనివాసరెడ్డి



జంగంపల్లి గ్రామస్తులు..



సంఘమేశ్వర్ మాజీ సర్పంచ్, ఇతర నాయకులు



గర్గుల్‌కు చెందిన కులసంఘాలు..

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు మదన్‌మోహన్‌రావు, లక్ష్మీకాంతారావు సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో పెద్దసంఖ్యలో వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు చేరారు. కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని వారన్నారు.

– రామారెడ్డి/భిక్కనూరు/దోమకొండ/రాజంపేట/కామారెడ్డి రూరల్/మద్నూర్



రాజంపేట జెడ్పీటీసీ హన్మాండ్లు..



చిన్నమల్లారెడ్డి ఎస్‌ఎంసీ చైర్మన్ నర్సింలు..



ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న మద్నూర్ జెడ్పీటీసీ సభ్యులు అనిత

లియాఫీ ఇన్‌చార్జి అధ్యక్షుడిగా భగవంత్‌రెడ్డి



కామారెడ్డి అర్బన్ : భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య(లియాఫీ) కామారెడ్డి శాఖ ఇంచార్జి అధ్యక్షుడిగా పులి భగవంత్‌రెడ్డి నియమితులయ్యారు. అధ్యక్షుడిగా ఉన్న కొండా భైరయ్య విదేశీ పర్యటనతో బుధవారం నిర్వహించిన లియాఫీ సమావేశం పులి భగవంత్‌రెడ్డిని ఇన్‌చార్జి అధ్యక్షుడిగా నియమించారు. వచ్చే జూలై 25వ తేది తర్వాత మూడేళ్ల కాలానికి లియాఫీ కార్యవర్గ ఎన్నికలు నిర్వహించాలని సమావేశం నిర్ణయం తీసుకుంది. సమావేశంలో లియాఫీ జాతీయ నాయకులు ఎల్ కిషోర్‌చంద్, ప్రధాన కార్యదర్శి కదం నారాయణరావు, కోశాధికారి పప్పుల అంజన్‌కుమార్, క్లియా కన్వీనర్ రాజారెడ్డి పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానం



లింగంపేట(ఎల్లారెడ్డి) : ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ లింగంపేట శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ వ్యవస్థాపకుడు హెన్రీ డ్యూనాంట్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రెడ్‌క్రాస్ అధ్యక్షుడు శ్రీకాంత్ మాట్లాడారు. ఆయన రక్తదాన శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ఆపదలో ఉన్న వారికి చేయూతనిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ ఎల్లారెడ్డి డివిజన్ అధ్యక్షుడు రవిగౌడ్, సభ్యులు నవీన్ తదితరులున్నారు.

క్లుప్తంగా

పూడికతీత పనుల పరిశీలన



లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని భవానిపేట శివారులోని పట్నం చెరువులో చేపడుతున్న పూడికతీత పనులను బుధవారం ఎంపీడీవో నరేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చెరువు మట్టిని పంట చేనులకు తరలించుకోవాలని రైతులకు సూచించారు. గ్రామాల్లో కూలీలకు పనులు కల్పించాలని సూచించారు. ఆయన వెంట పవన్, క్షేత్రసహాయకులు, సాంకేతిక సహాయకులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ గ్రామాల ఇన్‌చార్జీల నియామకం



నిజాంసాగర్(జుక్కల్) : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేశ్‌షెట్కార్ గెలుపు లక్ష్యంగా గ్రామాల ఇన్‌చార్జీలు బాధ్యతగా తీసుకోవాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట. లక్ష్మీకాంతారావు సూచించారు. బుధవారం జుక్కల్ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ఉమ్మడి నిజాంసాగర్ మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల గెలుపు బూత్‌లు, గ్రామాల ఇన్‌చార్జీలు దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో అసెంబ్లీ ఇన్‌చార్జి వడ్డేపల్లి సుభాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జయప్రదీప్, మల్లికార్జున్, రవీందర్‌రెడ్డి తదితరులున్నారు.

ఆదర్శం.. ఆ దంపతులు..



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : తమ వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఓ మంచి నిర్ణయం తీసుకున్నారు తాడ్వాయి మండలంలోని ఎండ్రియాల్ గ్రామానికి చెందిన రెడ్డిగారి తిరుపతిరెడ్డి, శ్రావణ రెడ్డి దంపతులు. తమ 10వ వార్షికోత్సవం సందర్భంగా గ్రామంలో ఆడపిల్ల పుడితే వారి పోస్టాఫీస్ అకౌంట్‌లో రూ. 2 వేలు అందజేస్తామని వారు ఈ సందర్భంగా ప్రకటించారు. 2024 జనవరి నుంచి గ్రామంలో ఎవరికి ఆడపిల్ల పుట్టినా ఆడపిల్ల పేరుమీద పోస్టాఫీస్ అకౌంట్‌లో డబ్బులు జమ చేస్తామన్నారు.

కిక్కిరిసిన వారాంతపు సంత



రామారెడ్డి : మండల కేంద్రం రామారెడ్డిలో ప్రతి బుధవారం బస్టాండ్ ప్రాంతంలో కి.మీ మేర వారాంతపు సంత నిర్వహిస్తారు. బుధవారం కాస్త ఉష్ణోగ్రతలు తగ్గడంతో జనాలతో వారాంతపు సంత కిక్కిరిసిపోయింది.

గణేశ్ మందిర్‌పై నిర్లక్ష్యమేల..?



మద్నూర్(జుక్కల్) : మండలంలోని సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయ ప్రాంగణంలోని గణేషుడి, నవగ్రహాల ఆలయాలను పట్టించుకోకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. అయితే పక్కనే ఉన్న గణేశ్, నవగ్రహాల ఆలయాలను మాత్రం పట్టించుకోకపోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆలయంలో హుండీ సొమ్ము ఎటుపోతోందని వారంటున్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు వంట చేసుకున్నా డబ్బులు వసూలు చేస్తున్నారని అభివృద్ధిని మాత్రం మరిచిపోయారన్నారు. ఆలయానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిధులివ్వకపోవడంతోనే పక్కన ఉన్న ఆలయాలకు రంగు లేయలేదని ఆలయ సిబ్బంది చెబుతున్నారు.

రెడ్డిపేట మున్నూరు కాపు సంఘం కార్యవర్గం

రామారెడ్డి : రామారెడ్డి మండలం రెడ్డి పేట గ్రామం మున్నూరు కాపు సంఘం కార్యవర్గంను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా నాయని నర్సింలు, ఉపాధ్యక్షులుగా నర్సింలు, ఎంబరి లింబయ్య, ప్రధాన కార్యదర్శిగా గోపు నర్సింలు, కోశాధికారిగా చెట్టుపల్లి నారాయణ, సహాయ కార్యదర్శిగా లక్కాకుల నర్సింలు, ముఖ్య సలహాదారులుగా ముదాం లింబయ్యను ఎన్నుకున్నారు.

క్రికెట్ టోర్నీ విజేత అంచనూరు జట్టు



దోమకొండ : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో వారం రోజులుగా జరుగుతున్న కామారెడ్డి డివిజన్‌స్థాయి క్రికెట్ టోర్నీ బుధవారం ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో దోమకొండతో అంచనూరు జట్టు తలపడింది. అంచనూరు లెటెస్ట్ టీం జట్టు విజేతగా నిలిచింది. దోమకొండ జట్టు రన్నరప్‌గా నిలిచింది. విజేత జట్టుకు ట్రోపితో పాటు రూ. 8 వేలు, రన్నరప్‌గా నిలిచిన జట్టుకు రూ. 4 వేలు అందించినట్లు నిర్వాహకులు యాదగిరి, స్వామి తెలిపారు.

బీఎల్‌వోలకు తాగునీటి సౌకర్యం



భిక్కనూరు : మండలంలోని అన్ని గ్రామాల్లో బీఎల్‌వోలకు వాటర్ బాటిళ్లు, స్కార్ఫ్‌లను ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ బుధవారం పంపిణీ చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఓటర్లకు స్లిప్పులను పంపిణీ చేసే బీఎల్‌వో సిబ్బందికి ఎండదెబ్బ తగలకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో ఉన్న బీఎల్‌వోలకు వాటర్ బాటిళ్లు, ఎండదెబ్బ తగులకుండా స్కార్ఫ్‌లను అందజేస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ వివరించారు.

ఆధ్యాత్మికం

19న హన్‌మత్ కల్యాణోత్సవం

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి ఆర్‌బీనగర్ బాబాగౌడ్ ఫంక్షన్ హాల్ వద్ద శ్రీ ఇష్ట కార్యసిద్ధి ఆంజనేయస్వామి ఆలయ 7వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 19న ఆదివారం వేద పండితులు జి.అంజనేయశర్మ ఆధ్వర్యంలో సువర్చలా సహిత హన్‌మత్ కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు అయిత బాల్‌కిషన్, సిరిగాద దేవాచారి, జి.కిషన్‌గౌడ్‌లు తెలిపారు. మనోవ్యాధులను తగ్గించే ఇష్ట కార్యసిద్ధి ఆంజనేయస్వామి సువర్చలా సహిత హన్‌మత్ కల్యాణోత్సవానికి భక్తులు తరలిరావాలన్నారు.

సంక్షిప్తం

దివ్యాంగులకు ఫిజియోథెరపీ



దోమకొండ : మండల కేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రంలో బుధవారం దివ్యాంగులకు ఫిజియోథెరపీ శిబిరం నిర్వహించారు. రాష్ట్ర విద్యాశాఖ అదేశాల మేరకు దివ్యాంగ విద్యార్థులకు సేవలను అందించే క్రమంలో దీనిని నిర్వహించినట్లు ఐఈఆర్‌పీ దామోదర్ తెలిపారు. డాక్టర్ సాయికుమార్ పర్యవేక్షణలో శిబిరం నిర్వహించామన్నారు. ఐఈఆర్‌పీ పద్మ, సిబ్బంది, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో..

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి పట్టణంలోని భవిత కార్యాలయంలో బుధవారం ఫిజియోథెరపీ క్యాంప్ నిర్వహించారు. వైద్యులు అరుణ్ వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సిబ్బంది వెంకటేశం, శివకుమార్ తదితరులున్నారు.

ఆటో కార్మికులకు పెన్షన్ అందించాలి

కామారెడ్డి అర్బన్ : ఆటో కార్మికుల హక్కుల సాధన కోసం మంగళవారం గోదావరిఖనిలో నిర్వహించిన రాష్ట్రమహాసభ సక్సెస్ అయిందని ఆటో కార్మికుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు బోదాసు నర్సింలు తెలిపారు. బుధవారం ఈ మేరకు ఒక ప్రకటన చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రాష్ట్రంలో 50 మంది ఆటో కార్మికుల ప్రాణాలను బలి తీసుకుందన్నారు. ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికులకు నెలకు రూ. 12వేల ఆసరా పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి తగిన బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు. మున్ముందు మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు.

గ్రామాల్లో జోరుగా ప్రచారం..

బాన్సువాడ రూరల్ : బాన్సువాడ మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రచారం జోరుగా సాగుతోంది. బుధవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి ఏనుగు రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. మండలంలోని కొయ్యగుట్టకాలనీ, కొయ్యగుట్టతండా, బోర్లంక్యాంపు, జేకే తండా, ఇబ్రాహింపేట్ తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.

కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

మద్నూర్(జుక్కల్) : మండల కేంద్రంలో బుధవారం ముగించాల్సిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు అదనంగా మరో రెండు రోజుల గడువు పెరిగిందని ఈ అవకాశాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ముజీబ్ తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు మరో రెండు రోజుల పాటు మద్నూర్ పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రం కొనసాగుతుందని ఆయన చెప్పారు. బుధవారం 175 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓట్లు పోలవ్వగా మొత్తం ఇప్పటి వరకు 881 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారని ఆయన తెలిపారు. అలాగే హోం ఓటింగ్‌లో మిగిలిపోయిన 21 మంది ఓటర్ల కోసం బుధవారం రెండు టీంలు వెళ్లగా నలుగురు హోం ఓటింగ్ ద్వారా ఓటు వేశారని, ఏడుగురు మృతి చెందారని, పది మంది అందుబాటులో లేరని ఆయన అన్నారు.